రెపరెపలాడిన మువ్వన్నెల జెండా


మదనపల్లె : కోర్టు ఆవరణలో జెండా ఎగురవేస్తున్న రెండో అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి పి.భాస్కరరావు


వాల్మీకిపురం : కోర్టులో గణతంత్ర వేడుకల్లో ఇన్‌చార్జ్ జడ్జి జ్యోతి


తంబళ్లపల్లె: కోర్టులో జెండా ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి హసీఫా సుల్తాన


రామసముద్రం: గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న అధికారులు


పెద్దమండ్యం: ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ

మదనపల్లె : రాజ్యాంగ స్ఫూర్తితో అన్నివర్గాల ప్రజలను సామాజిక, ఆర్థిక, రాజకీయపరంగా చైతన్యవంతులను చేయడమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. ఆ దిశగానే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు ముందుకువేస్తూ.. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషిచేస్తున్నారన్నారు. గురు వారం గణతంత్ర దినోత్సవ వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే నవాజ్ బాషా మదనపల్లె ఎంపీడీఓ కార్యాలయం, మున్సిపాలిటీ, ఈద్గా మైదానం, ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, వశిష్ఠ పాఠశాలలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బాబాసాహెబ్ అంబేడ్కర్, జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. నియోజకవర్గ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డెమ్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌చైర్మన్ నూర్‌ఆజం, నాయకులు వెలుగుచంద్ర, ఎస్.ఇర్ఫాన్‌ఖాన్, తట్టిశ్రీనివాసులురెడ్డి,


మదనపల్లె : మున్సిపాలిటీలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

ప్రిన్సిపాల్ కృష్ణవేణి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్.పద్మాంజలిదేవి, కమిషనర్ కే.ప్రమీల, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

- మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌లో జరిగిన వేడుకల్లో ఆర్డీఓ ఎం.ఎస్.మురళీ జాతీయజెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. రెవెన్యూ డివిజన్ పరిధిలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన 47 మందికి ప్రశంసా పత్రాలను అందించి, ఘనంగా సత్కరించారు. పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.
- మదనపల్లె కోర్టు ఆవరణలో రెండో అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి పి.భాస్కరరావు జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. నీరుగట్టువారిపల్లె గౌతం ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్.దేశాయ్ తిప్పారెడ్డి పాల్గొని జెండా ఎగురవేశారు.
- మదనపల్లె మెడికల్ కళాశాల నిర్మాణస్థలంలో ఆంధ్రప్రదేశ్ వైద్యసేవలు, మౌలికవసతుల అభివృద్ధి సంస్థ ఈఈ ఆనందరెడ్డి, డీఈ చలపతి, మెగా ప్రాజెక్ట్ మేనేజర్ కమలాకర్‌రెడ్డి తదితరులు జెండా ఎగురవేశారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకాచలపతి వడ్డిపల్లె, బసినికొండ సచివాలయాల్లో, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా 14వవార్డు సచివాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. టూటౌన్, వన్‌టౌన్‌లో జరిగిన వేడుకల్లో సీఐ మురళీకృష్ణ, ఎస్ఐ హరిహరప్రసాద్ జెండా ఎగురవేశారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ బాలకృష్ణమూర్తి జెండా ఎగురవేశారు. ఎన్ఎస్ఎస్ పీఓ సేగురెడ్డెప్పరెడ్డి ఆధ్వర్యంలో ఉత్తమ ఎన్ఎస్ఎస్, వలంటీర్లకు బహుమతులు అందజేశారు. మాలమహానాడు రాష్ట్ర నాయకులు యమలా సుదర్శనం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. వెలుగు ప్రత్యేక పాఠశాల, వృద్ధాశ్రమంలో ప్రెసిడెంట్ ఎస్.రమణరావు, ఉదయమోహన్‌రెడ్డి, షారుక్‌ఖాన్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ తన్వీర్ అహ్మద్ రిపబ్లిక్ డే, పఠాన్ సినిమా విడుదల సందర్భంగా వృద్ధులకు, దివ్యాంగులకు మిఠాయిలు పంచిపెట్టారు.

వాల్మీకిపురం : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారులు త్రివర్ణ పతాకాలను చేతపట్టి జేజేలు పలికారు. స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో ఇంచార్జ్ జడ్జి జ్యోతి జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై బిందుమాధవి, స్థానిక నెహ్రూ నగర్‌లోని ఎంపీపీ పాఠశాలలో విశ్రాంత ఎంఈవో జాకబ్ జెండా ఆవిష్కరించారు. అనంతరం పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టారు.

అన్ని మండలాల పరిధిలో గురువారం గణతంత్ర వేడుకలు అత్యంత వేడుకగా నిర్వహించారు.


కురబలకోట: తహసీల్దార్ కార్యాలయం వద్ద రిపబ్లిక్‌డే వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం


కలికిరి: సీఆర్‌పీఎఫ్ కేంద్రంలో జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేస్తున్న కమాండెంట్, జవాన్‌లు


కలకడ: జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేస్తున్న దృశ్యం


గుర్రంకొండ: రిపబ్లిక్ డే ఉత్సవాలు నిర్వహించిన అధికారులు, ప్రజాప్రతినిధులు


పీలేరు : తహశీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న అధికారులు


మదనపల్లె : సబ్ కలెక్టరేట్‌లో జెండాకు సెల్యూట్ చేస్తున్న ఆర్డీఓ మురళీ

భక్తిశ్రద్ధలతో అంకాలమ్మ విగ్రహ ప్రతిష్ట



కలికిరి : కలికిరి గ్రామ పంచాయతీ పరిధిలోని నర్రావాండ్లపల్లిలో నూతనంగా నిర్మించిన ఆలయంలో గురువారం ఉదయం వేదపండితులు భక్తిశ్రద్ధలతో అంకాలమ్మ మూల విగ్రహ ప్రతిష్ట చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో ప్రతిష్ట హోమాలు, మహా పూర్ణాహుతి, కుంభాభిషేకం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలో 41 రోజులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

టీ.ఎన్.హర్షవర్ధన్‌రెడ్డి దాతృత్వం ప్రశంసనీయం

ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె : ప్రముఖ పారిశ్రామికవేత్త టీ.ఎన్.హర్షవర్ధన్‌రెడ్డి దాతృత్వం ప్రశంసనీయమని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. గురువారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో టీ.ఎస్.హర్షవర్ధన్‌రెడ్డిని ప్రిన్సిపాల్ డాక్టర్.కృష్ణవేణి, రిటైర్డ్ అధ్యాపకులు చంద్రశేఖర్‌తో కలిసి ఎమ్మెల్యే నవాజ్‌బాషా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తంబళ్లపల్లె, మదనపల్లె నియోజకవర్గాల్లో టీఎన్. కుటుంబీకులు అనేక సేవాకార్యక్రమాలు, దేవాలయాల నిర్మాణానికి తోడ్పాటుతో ప్రజల మనస్సుల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్నారన్నారు. టీ.ఎన్. రఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే టీ.ఎన్.అనసూయమ్మ దంపతులు మదనపల్లె ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాలలో ఓ భవనాన్ని నిర్మించి ఇస్తే వారి కుమారుడైన టీ.ఎన్.హర్షవర్ధన్‌రెడ్డి రూ.14లక్షలతో ఫర్నీచర్ సమకూర్చడం జరిగిందన్నారు. అలాగే బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కంప్యూటర్‌ల్యాబ్, భవన నిర్మాణానికి నిధులు అందించారన్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వసంత పంచమి సందర్భంగా జరుగుతున్న సరస్వతీదేవి విగ్రహప్రతిష్టకు ముఖ్యఅతిథిగా హాజరైన టీ.ఎన్.హర్షవర్ధన్‌రెడ్డి, ఆలయ నిర్మాణానికి సహకరించిన రిటైర్డ్ టీచర్. ఆర్.ఆనంద్‌నాయుడు, బోటనీ లెక్చరర్ భవానీ దంపతులను ఎమ్మెల్యే నవాజ్‌బాషా దుశ్శాలువతో సత్కరించారు. కళాశాల ఆవరణలో సరస్వతీ ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలను అభినందించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల లెక్చరర్స్ డి.ఖాజావలీ, మోహన్‌వల్లీ, విష్ణుప్రియ, నమ్రత, విద్యార్థులు పాల్గొన్నారు.


పారిశ్రామికవేత్త టీ.ఎన్.హర్షవర్ధన్‌రెడ్డిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

సూర్యప్రభవాహనంపై దర్శనమిచ్చిన వెంకన్న

తంబళ్లపల్లె : మండలంలోని కోసువారిపల్లెలో వెలసిన శ్రీప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయంలో 6 రోజులుగా టీటీడీ ఆధ్వర్యంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం ఉదయం అర్చకులు క్రిష్ణప్రసాద్‌బట్టార్, రాఘవేంద్రస్వామి, రమేష్‌బాబులు... శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారిని సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనాలపై ప్రత్యేక అలంకరణ చేశారు. పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. పురవీధుల్లో స్వామివారి ఊరేగింపు ఘనంగా జరిగింది. వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో హరికథలు, సంగీతంతో భక్తులను అలరింప చేశారు.


చంద్రప్రభ వాహనంపై దర్శనమిస్తున్న శ్రీదేవి, భూదేవి సమేత వెంకన్నస్వామి

మాజీ సైనికులకు ఘన సన్మానం

మదనపల్లె : మాజీ సైనికులను రిపబ్లిక్ డే సందర్భంగా ఘనంగా సన్మానించినట్లు మాజీ సైనికుల అసోసియేషన్ అధ్యక్షులు కంచర్లశ్రీనివాసులు నాయుడు తెలిపారు. గురువారం ఆర్టీసీ బస్టాండు సమీపంలోని సైనిక్‌భవన్ ఆవరణలో మదనపల్లె సిటీయూనియన్ బ్యాంక్ లిమిటెడ్ బ్రాంచ్ మేనేజర్ లోకేష్‌బాబు మాజీ సైనికులైన కంచర్లశ్రీనివాసులునాయుడు, యూసుఫ్, భాస్కర, నాగరాజు, శివమోహన్; బీమారెడ్డి, రాయుడు, శంకర్‌రెడ్డి, యం.వి.రెడ్డి, ప్రభావతి, రామలక్ష్మి, దిలీప్, లక్ష్మీనారాయణ, లక్ష్మమ్మ తదితరులను ఘనంగా సన్మానించారు. దేశం కోసం సేవలందించిన మీ త్యాగాన్ని జాతి మొత్తం గుర్తుంచుకుంటుందని కొనియాడారు.


రిపబ్లిక్ డే సందర్భంగా మాజీ సైనికులకు సన్మాన కార్యక్రమం

ప్రతిభకు పురస్కారం

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన ఉద్యోగులకు గణతంత్ర వేడుకల సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు.


కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎంపీడీఓ లీలామాధవి


తహసీల్దార్ సీ.ఆర్.మంజుల


తహశీల్దార్ ఫిరోజ్ ఖాన్


ఏఓ ప్రేమలత


ఏపీఎం రమేష్


డాక్టర్ వెంకటరామయ్య


మెడికల్ ఆఫీసర్ జులేఖాబేగం